# దర్పణం

కోవెల సుప్రసన్నాచార్య

# దర్పణం

## సాహిత్య తాత్త్విక వ్యాసాలు

ఆచార్య కోవెల సుప్రసన్నాచార్య

జాతీయ సాహిత్య పరిషత్
భాగ్యనగరశాఖ
ఆంధ్రప్రదేశ్

# DARPANAM

*by*

***Prof. Kovela Suprasannacharya***

November 2004

© Aurthor

**Jatiya Sahitya Parishat**
Bhagya Nagar Branch
3-4-705/4, Narayanaguda
HYDERABAD - 500 029

*For Copies:*

1. Author
   9-1-190 Girmajipet
   WARANGAL - 506 002
   Phone No.: 0870-2437999

2. Sahitya Niketan
   3-4-852, Barkatpura
   HYDERABAD - 506 029

3. All leading Book Stalls

*Printed at:*
Ashoka Krishna Offset Printers
Beside Radhika Theatre
Warangal-506 002
Phone: 0870 - 2427404

# నివేదన

బ్రతుకులోని నిరంతర గ్రీష్మంలోకి అమృతమేఘం వలె ప్రవేశించి నిరంతరం ధ్యానవేదికమీద వెలుగై, ప్రాణవేదికపైన చైతన్యమైన సద్గురువులు కందుకూరి శివానందమూర్తి గారికి ప్రణతులు.

ఈ వ్యాస సంపుటి – 'దర్పణం' అంకితంగా గ్రహించి నాకు కృతజ్ఞతలు వెల్లడించే అవకాశం కలిగించినవారు, చిన్నప్పుడే తమ జీవితాన్ని సర్వమూ ఈ మాతృ భూమికోసం సమర్పించిన మహానుభావులు, ఆత్మయిక కాలంలో కారాగారంలో ఉండి దాన్ని ఒక ఋష్యాశ్రమంగా, సరస్వతీ స్థానంగా నిర్మించుకొన్నవారు మాన్యులు శ్రీ భండారు సదాశివరావుగారు. జాతీయ సాహిత్య పరిషత్ నిర్మాణం ద్వారా సాహిత్య రంగంలో దేశీయ చైతన్యానికి పట్టాభిషేకం చేసినవారు.

ఈ గ్రంథానికి ముందుమాటగా 'దర్పణానికి ఎదురుగా మరో దర్పణం' వ్రాసిన ఆచార్య చేకూరి రామారావు, 'సౌమిత్రం' సమకూర్చి తమ సౌమిత్ర భావానికి పట్టం కట్టిన ఆచార్య శ్రీ లక్ష్మణమూర్తి ఇద్దరూ విద్వన్మిత్రులు, ఆత్మీయులు. వారి పరిచయం వయస్సే నలభైయేళ్లు. ఈ కాలంలోనూ వారి అనుబంధం ప్రేమ పూలజల్లు.

ఈ ప్రచురణ సందర్భంలో నాకు తోడై నిలబడినవారు నా పినతండ్రి ఆచార్య కోవెల సంపత్కుమారాచార్య, ఆప్తమిత్రులు డా.ఎల్.ఎస్.ఆర్. ప్రసాద్, ఆచార్య అనుమాండ్ల భూమయ్య, వరంగల్ ఆకాశవాణి సంచాలకులు శ్రీ మంగళగిరి ఆదిత్య ప్రసాద్‌లు. వీరి సౌహార్దానికి కృతజ్ఞత అన్న మాట చాలదు.

ఈ గ్రంథం జాతీయ సాహిత్య పరిషత్ భాగ్యనగరశాఖ ప్రచురిస్తున్నది. జాతీయ సాహిత్య పరిషత్ ప్రధాన కార్యదర్శి ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి కార్యనిర్వాహకతను సాహిత్య నిష్ఠను ప్రశంసించవలసిందే.

దీన్ని ఇంత శ్రద్ధతో ముద్రించిన శ్రీ నాగుల యుగంధర్‌కు అనేక శుభాకాంక్షలు.

10 నవంబరు 2004 కోవెల సుప్రసన్నాచార్య

# ప్రకాశకుల విజ్ఞప్తి

దాదాపు అర్ధ శాతాబ్దం ఆవరించిన ఆచార్య కోవెల సుప్రసన్నాచార్యుల సాహిత్య నిర్మాణమంతా – అది కవిత్వమైనా విమర్శయైనా సమగ్ర జీవన దర్శనంలోనుంచీ, భారతీయ తాత్త్విక సార సంగ్రహణంలోనుంచీ ఆవిష్కరించుకొన్నదే. ఇప్పుడు వెలువరిస్తున్న సాహిత్య తాత్త్విక వ్యాసాల సంపుటాలు – దర్పణం, సమర్చన ఆ తపస్సాధన ఫలితాలే.

ఆచార్య సుప్రసన్న జాతీయ సాహిత్య పరిషత్ నిర్మాతలలో ఒకరు. దాని తాత్త్విక భూమికను సంతరించినవారు. ఈ గ్రంథాన్ని వారు భారతీయ సాహిత్య పరిషత్ పూర్వ అధ్యక్షులు, మాన్యులు శ్రీ భండారు సదాశివరావు గారికి అంకితం చేస్తున్నారు. వారు నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మహా యొద్ధ, వేలాది యువకులలో జాతీయ భావాన్ని ప్రోది చేసిన మహనీయుడు.

సాహిత్య తత్త్వ వివేచన చేస్తున్న ఈ వ్యాస సంకలనం మేము ప్రచురించగలుగుతున్నందుకు సంతోషిస్తున్నాను.

10 నవంబరు 2004

కసిరెడ్డి వెంకటరెడ్డి
ప్రధాన కార్యదర్శి
జాతీయ సాహిత్య పరిషత్

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | సాహిత్య విమర్శ - సాహిత్య చరిత్ర | ... | 1 |
| 2. | కళా సృజనల అనుభూతి ప్రపంచం - మూడు స్తరాల సమన్వయం | ... | 12 |
| 3. | నిత్యజీవితం - సౌందర్యానుభవము | ... | 26 |
| 4. | నేటి హిందువు - సాహిత్య సాధన | ... | 47 |
| 5. | సాహిత్యమూ - జాతీయకరణ | ... | 52 |
| 6. | శబ్దము - రసము - అనుభవము | ... | 55 |
| 7. | ఆనాటి విద్యాస్థానాలు | ... | 62 |
| 8. | జీవిత సమన్వయం - నా సాహిత్య సూత్రం | ... | 66 |
| 9. | నేనూ - మా బాబాయి గారూ | ... | 71 |
| 10. | నా ప్రస్థానం - ప్రయోగం | ... | 82 |
| 11. | సాహిత్య చేతనారూపం | ... | 106 |
| 12. | జీవన మీమాంస | ... | 121 |
| 13. | జీవన వికాసం | ... | 127 |
| 14. | బ్రతుకు - కర్తవ్యనిష్ఠ | ... | 133 |
| 15. | ధర్మోరక్షతి | ... | 140 |
| 16. | ఆర్యసంస్కృతి సంప్రదాయాలలో గురుతత్త్వము | ... | 143 |
| 17. | శివతత్త్వము | ... | 158 |
| 18. | శ్రీ గురుప్రసాదము విజ్ఞానము - వివేకము | ... | 162 |

# సాహిత్య విమర్శ - సాహిత్య చరిత్ర

సాహిత్య విమర్శ, సాహిత్య చరిత్ర – ఈ రెండు అంశాలు ప్రత్యేక వ్యక్తిత్వం కలవే. ఇవి పరస్పరం సంఘర్షించేవి కావు. కాకపోతే చాల వరకు పరస్పర పరిపూరకాలు అనవచ్చును. సాహిత్య విమర్శ – సాహిత్య పదార్థములను అంటే కావ్య నాటక నవలాదులను చదివి, ప్రదర్శనను చూచి, కలిగిన అనుభవాన్ని విశ్లేషించుకోవటం. ఆ విశ్లేషణ ఆధారంగా సామాన్య సిద్ధాంతాలను నిర్మించుకోవడం అని అనుకోవచ్చును. అయితే సాహిత్య చరిత్ర. ఆయా భాషా పరిమితులలో కలిగిన సాహిత్యోద్గమ క్రమాన్ని తెలియజేసేది. ఈ క్రమంలో సామాజిక సాంస్కృతికాంశాలు, విభిన్న ప్రక్రియల ఆవిర్భావం, రచనా శైలుల వైవిధ్యం, ఉద్దిష్టపాఠక సమూహాలూ, సాహిత్యేతరములైన శాస్త్ర సాంకేతిక మత సంబంధములైన అంశాలు, సాహిత్యాన్నీ దాని పరిణామ క్రమాన్నీ ఎలా కట్టడి చేసిందీ తెలియజేస్తున్నది.

సాహిత్యానుభవమునకు సంబంధించిన వ్యవహారమంతా సహృదయునికి, పాఠకునికి సంబంధించింది. సాహిత్యావిర్భావము క్రమ పరిణామము, ఇతరేతరాంశాలు అన్నీ ప్రధానంగా కవికి రచయితకు సంబంధించినవి. సాహిత్య నిర్మాణ క్రమంలో కవి ప్రాథమ్యం అంగీకరించినా కారణంబులు ఉద్బోధకములుగా ప్రవర్తించిన వ్యక్తుల, సంఘటనల ఉద్యమాల ప్రాధాన్యం తక్కువైనదేమీ కాదు.

సాహిత్య విమర్శ – సాహిత్య చరిత్ర ఈ రెండూ సరస్వతీ దేవి యొక్క రెండు పార్శ్వాలు. సహృదయ కవిముఖాలు. ధ్వన్యాలోకకారుడు రెండు పక్షాల ప్రాధాన్యాన్ని గుర్తించి రెండు మాటలు అన్నాడు–

*'అపారే కావ్య సంసారే కవి రేవ ప్రజాపతిః'*
*'సరస్వత్యాః తత్త్వం కవి సహృదయాఖ్యం విజయతే'* అని.

కవి ప్రాజాపత్యం ప్రధానంగా కావ్య సృజనకు సంబంధించింది. సృజనశక్తి మేలుకొనేవేళ కవి తాను నిలచి ఉన్న చైతన్యం బిందువు దీనికి కేంద్రస్థానం ఈ చైతన్యాన్ని విశ్లేషించితే దీనిలో విహితములైన అంశాలు ఈ విధంగా పేర్కొనవచ్చు.

1. కవి వైయక్తిక (Indindual) నైజ (Private) జీవనానుభవ పరంపర
2. కవిలోని వైజ్ఞానిక (Intellectual) సంభావనము
3. భావుకత (సృజనాత్మకత, ఆస్వాదనాత్మకత)
4. సమకాలీన సామాజిక, సాంస్కృతిక తాత్త్వికోద్యమాలు
5. సమకాలీన సాహిత్య రూప,వస్తు, అభివ్యక్తి ధోరణులు
6. కవికి గల జీవనమును గురించిన సాహిత్యమును గురించిన దృక్పథము

పైన పేర్కొన్న అంశాలలో తొలి మూడు అంశాలు వైయక్తికమైనవి. తరువాతి రెండంశాలు సామాజికమైనవి. చివరి అంశం ఈ అన్నింటి ప్రభావంతో ఏర్పడ్డ కవి మూర్తిమత్త్వము. చివరి అంశం గొడుగులాగా రచనా ప్రపంచాన్ని ఆవరించి ఉంటుంది. మిగిలిన అంశాలు తొలి నుండీ క్రమంగా సాంద్రతమంగా, సాంద్రతరంగా, సాంద్రంగా, విరళంగా, విరళతరంగా ప్రభావాన్ని కలిగిస్తాయి. ఈ ప్రభావం చూపే అంశంలో కొన్ని కొన్ని సందర్భాలలో కొన్ని కొన్ని అంశాలు అధిక ప్రాధాన్యం పొందటం కూడా ఉంటుంది. అల్ప ప్రతిభులు గతానుగతికంగా సాగిపోయే రచయితల విషయంలో నాల్గవ ఐదవ అంశాలు ఎక్కువ ప్రభావం చూపవచ్చును.

ఈ అంశాలన్నింటి వల్ల ఏర్పడ్డ కవిమూర్తిమత్త్వంలో ఒక అహేతుకమైన, అంతఃస్ఫురణ మేల్కొంటుంది. అది అతనిలోని సృజన ప్రక్రియను కారణమవుతుంది.

సుమారు అరవైఏళ్లుగా మనదేశంలో సాహిత్య చరిత్రనిర్మాణం ఒక పరిణామ క్రమాన్ని, హేతుబద్ధతను కార్యకారణ సంబంధాన్నీ నిరూపించే ప్రయత్నం జరిగింది. కవిమూర్తిమత్తతకు ప్రాథమ్యం తగ్గి సాహిత్యగతిని తర్కబద్ధంగా చెప్పే విధానం యిది. అయితే యింతకాలంగా చేసిన ప్రయత్నమూ ఏ నిర్దిష్ట సర్వాంగీకార యోగ్య సూత్రాలను నిర్మించలేక పోయింది.

కవి మనఃకోశ నిర్మాణంలో సమకాలమే కాక గతకాలం స్మృతి సంకలనమై వెంట నడుస్తుంది. భవిష్యత్తును గూర్చిన కల్పన కూడా స్వప్నంలాగా దర్శనమిస్తూ వుంటుంది. అచేతనం(Inconcious), అవచేతనం , సమష్టి అవచేతన, అతీత చైతన్యం, ఈ నాల్గు అంశాలు జాగ్రద్దశను అమితంగా ప్రభావితం చేస్తాయి. రచనావేళ కవి ఒకానొక వ్యక్తావ్యక్త చైతన్యదశలో ఉంటాడు. చైతన్య ప్రపంచంలోని పలుకోణాలనుంచీ అతడు అనుభవముద్రలను, బింబాలను స్వప్న సంకలనాలను చేదుకుంటూ భాషలోకి నిబద్ధిస్తూ వుంటాడు. ఈ దశలో అతని చైతన్యం హేతు క్రమానికి లొంగివుండదు.

త్రివిధమైన కాలమూ అతని చైతన్యంలో సంపుటితమై వుంటుంది. అతని వ్యుత్పత్త్యభ్యాసాలు రచనా రూపాన్ని నిర్మించటంలో అధిక ప్రాధాన్యాన్ని వహిస్తాయి. మనకు సమకాలికుడైన ఒక మహాకవి రచనావేళ తన మనోలక్షణాన్ని గురించి తెలియజేసిన అంశం మనం జాగ్రత్తగా గమనించవచ్చును.

"నేను రచన చేసేప్పుడు ప్రయోగింపవలసిన కథాక్రమం (Plot) గురించి కానీ శైలిని గురించి కానీ, కళను గురించి కానీ ఆలోచించను. ఇతివృత్తం ఉన్నది. ప్రారంభం చేస్తాను. భాష, కథాక్రమం, అభివ్యక్తి, కవిత్వాంశ ఇవన్నీ వాటంతట అవే చేరుకుంటాయి. దాంతో యిక్కడ ఒక రచన ఏర్పడి ఉంటుంది. సామాన్యంగా నేను (వచనమైతే) రాయించటంగానీ పద్యమైతే అల్లటం కానీ భిన్నభిన్నకాలాలలో చేస్తూ వుంటాను. ఎప్పుడైనా రచన గురించి ఏం రాయాలో అని ఆలోచిస్తాను. ఏదో ఒక భావం వస్తుంది. రచనావేళలో అది అలా రానే రాదు. నేను రచనను చెప్పేప్పుడు- ఆ సమయం భాషను, కథాక్రమాన్నీ, కళనూ, శిల్పాన్నీ తను ఎన్నుకొంటుంది. నా రచనా ప్రపంచంలో కానవచ్చే శిల్పాదికం అంతా ముందు ఆలోచించి పెట్టుకున్నది కాదు. నా రచనలో ప్రతి అక్షరమూ సహజోద్గమం. పెల్లుబికి వచ్చే మనస్సు ఉద్విగ్నస్థితిలోంచి వచ్చిందే. నన్ను ఆ స్థితిలోకి అది ప్రవేశించి జేస్తుంది. ఈ మనఃస్థితిని విశ్లేషించటానికి ప్రయత్నిస్తే నాకు అది సాధ్యం కాదు. నాకు నాకే ఆ స్థితి ఆశ్చర్యంగా ఉంటుంది."

-విశ్వనాథ సత్యనారాయణ (ఉపన్యాసాలు-ఇంటర్వ్యూలు అసంకలిత సాహిత్యం- 2వ భాగం పే 207)

అది యింతటి సంక్లిష్టమైన మనోదశ. చైతన్య పార్శ్వాలు నాల్గూ నాల్గువైపులా కదలి జాగ్రదవస్థను ఆక్రమించి ఒక ఉన్మత్తస్థితిలోకి ప్రవేశింపజేస్తాయి. ఈ స్థితి కేవలం వర్తమాన కాలచైతన్య పరిధిలోనికి పరిమితం అయ్యే అంశం కాదు.

కాలమే సాహిత్య నిర్మాణానికి ప్రధాన హేతువన్న వామపక్ష సిద్ధాంతం సాహిత్య నిర్మాణాన్ని కేవలం జాగ్రదవస్థ కార్యంగా భావించటం వలన ఈ స్థితి ఏర్పడింది. కాలమే ప్రధానమన్న భావం గాలిలో వ్యాపించి ఎంతోమందిని తప్పుదారులు పట్టించింది. దివాకర్ల వేంకటావధాని ఒక ప్రసంగంలో ఇలా అన్నట్లు జ్ఞాపకం 'నన్నయభట్టు ఈ కాలమున నుండినచో మహాప్రస్థానము వ్రాసి యుండెడివాడు. శ్రీశ్రీ ఆ కాలమున నున్నచో మహాభారతము వ్రాసి యుండెడివాడు-' అని కవి మూర్తిమత్వం అంతా ఒకే విధంగా కాలానికే నిబద్ధం కావటం - వైయక్తిక అనుభవ సంస్కార సృజనాత్మకతను

ప్రాధాన్యం ఎంత మాత్రమూ లెక్కించకపోవడం వల్ల ఈ విధమైన సంబద్ధములు కాని ఊహలు కలిగే స్థితి కలిగింది. కాలమే కవికి కారణం అనటం కంటే – కవే కాలానికి కారణం అనటం ఎక్కువగా సత్యానికి దగ్గరి అంశం.

కావ్య ప్రపంచం లోకానికి ప్రతిబింబం కానేకాదు. అది స్వయం సంపన్నమైన సాహిత్య విశ్వం (Self contained literary Universe). మన ప్రపంచం దేశ కాల పరిమితులలో ఇమిడి వుండగా, సాహిత్య ప్రపంచం కావ్యచైతన్య స్పర్శచేత దేశకాలాలకు అతీతమైన విశ్వ జనీనత లక్షణాన్ని కలిగివుంటుంది. కావ్య గతానుభవాలు లోకానుభవకేంద్రం నుంచి బయలుదేరినా ఆ అనుభవాలు నిరుపాధికమైన మానవానుభూతిగా రూపొంది – సాధారణీకరణం చెంది – సర్వులకు సుఖదుఃఖాలకు అతీతమైన ఆస్వాదనీయతను పొందుతున్నాయి. కావ్యప్రపంచంలో పాత్రలు, సన్నివేశాలు, ఋతువర్ణనాదికాలు అన్నీ ప్రతీకాత్మకతను సంపాదించుకొని ప్రపంచానికి అతీతంగా ప్రకాశిస్తాయి. కావ్య ప్రపంచంలోని ప్రతిపాత్రతో మనకు ఆత్మీయత కలుగుతుంది. లోకంలో ఈ అనుభూతి కలుగనే కలుగదు.

కాళిదాసు ప్రాదుర్భవించిన కాలం మన చరిత్రలో స్వర్ణయుగమే. అప్పుడు భోగభాగ్యాల అనుభవమే ప్రధానమైన శైలిగా ఉండాలి. శిల్పం, నాట్యం, గాంధర్వం అన్నీ అత్యున్నత దశలో వికాసం పొందిన కాలమే. అయితే రఘువంశంలో ఆయన రాజ్యవ్యవస్థను పునాదిగా చెప్పిన

*శైశవేఽభ్యస్త విద్యానాం యౌవనే విషయైషిణాం*
*వార్ధకే ముని వృత్తీనాం యోగేనాంతే తనుత్యజాం*
*త్యాగాయ సంభృతార్థానాం సత్యాయ మితభాషిణాం*
*యశసే విజిగీషూణాం ప్రజాయై గృహమేధినాం*

ఇత్యాదిగా చెప్పిన ఆదర్శాలు కవి తత్కాల చైతన్య భూమిలకలో నుంచి కాకుండా సార్వకాలిక చైతన్య భూమికలో నుండి పలుకడం వల్ల ప్రకటింపబడ్డాయి. త్రైకాలికమైన భారత జీవన తత్త్వం తనలో విలీనం చేసుకోవడం వల్ల ఆయన శాకుంతలంలో శృంగార రసనిర్వహణలో నుంచి దాన్ని శాంతభావంలోనికి పర్యవసింప జేసినాడు.

అట్లాగే భవభూతికాలం ఏడెనిమిది శతాబ్దాల సంధికాలం. అప్పటికి బౌద్ధం క్షీణదశలో ఉన్నది. ఆయన కుమారిల భట్టు శిష్యుడని కూడా ప్రసిద్ధి ఉన్నది. పదవాక్య

ప్రమాణ పారీణుడైన భవభూతి – యోగ వేదాంత శాస్త్రాలలో కూడా పారం ముట్టినవాడే. అయితే ఆయన ఉత్తర రామచరితలో శృంగార విప్రలంభ పార్శ్వం నుంచి కారుణ్యం ఉద్గమించింది. జీవనానుభవం కేంద్రంగా కరుణ రసాన్ని నిర్ధారించి– 'ఏకో రసః కరుణ యేవ' అని నిర్ధారణ చేసినాడు.

కవి తన రచనా విశృంఖలతలోంచి లోకంలో అనేక సంప్రదాయాలను సృష్టించడం జరుగుతుంది. కాళిదాసు కుమార సంభవంలోని అష్టమసర్గలో ఉమా మహేశ్వరుల సురత క్రీడను విపులంగా వర్ణించాడు. అయితే దానికి హేతువుగా తంత్రశాస్త్రోపాసలను మనం పేర్కొంటున్నాము. పూర్వ సర్గలలో ప్రాబల్యం పొందని తంత్రశాస్త్రం ఈసర్గలోకి ఎలా ప్రవేశించిందీ విశ్వసనీయంగా చెప్పటం సాధ్యంకాదు. మారవిజయం బౌద్ధకథలో ఎంత ముఖ్యమైందో కుమారసంభవంలోనూ అంతే ముఖ్యమైంది. అయితే బౌద్ధులు సంసారాన్ని త్యజించి పరివ్రాజకతను సంభావింపగా, కాళిదాస రచన మన్మధుని భస్మం చేసినా మహేశ్వరుడు సంసారంలోకి ప్రవేశించడం సృష్టి అనుస్యూతిని రక్షించడం కోసం అనివార్యమైన అంశంగా నిరూపించింది. జీవనాన్ని గురించిన దృక్పథంలో భేదం యిది.

మధుర భక్తి సంప్రదాయం – ఈశ్వరుణ్ణి నాయకుడుగా, తనను నాయికగా భావించే పద్ధతి తమిళ వాఙ్మయంలో నమ్మాళ్వారులు, గోదాదేవి ప్రవర్తింప చేశారు. ఆ పద్ధతి తెలుగు వాఙ్మయంలో ప్రతిఫలించటానికి అన్నమయ్య వచ్చేదాకా అంటే ఏడెనిమిది వందల సంవత్సరాలు పట్టింది.

సంస్కృత నాటక రచన అవిచ్ఛిన్నంగా ప్రవర్తిస్తూ వచ్చినా, తెలుగుదేశంలో సంస్కృత నాటక రచయిత తన రచనలు కొనసాగించినా ఆ రూపంలో ఓ నాటకం రావటానికి పందొమ్మిదో శతాబ్దం దాకా వేచి చూడవలసి వచ్చింది.

భర్తృహరి వ్యక్తిత్వాన్ని శతకత్రయంలో పరిశీలిస్తే అది ఎన్ని ముఖాలో స్పష్టంగా తెలియపరుస్తుంది. ఒకవేళ వాక్యపదీయ కర్త భర్తృహరి ఆతడే అయితే ఒక వ్యక్తిత్వంలోని పార్శ్వాలు ఎన్ని సర్వతంత్ర స్వతంత్రాలో ఊహించుకోవలసిందే.

మన అలంకార శాస్త్ర పరిణామాన్ని గమనిస్తే భరతుని రససిద్ధాంతం నుంచి, అభినవ గుప్తుని రసధ్వని సిద్ధాంతందాకా సాగిన క్రమంలో ఒక వలయం పూర్తయింది. అభినవ గుప్తుని దాకా సాగిన ప్రయత్నాలన్నీ పార్శ్వీక దర్శకాలే. కావ్య జగత్తులోని సృజనాత్మకతతోడి సంబంధం నిలుపుకుంటూ, పరిణామంతో అనుబంధం లేకుండా ఈ అలంకారశాస్త్రంలో తత్త్వాన్వేషణ స్వతంత్రంగా కొనసాగింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Darpanam**

* * *